# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 313 పేజీలు - 6 గురువారం 03 అక్టోబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్

వివరాలు 2లో

# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

## మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

- నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది
- మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా

వివరాలు 2లో

# డబ్బుల కోసమే మూసీ సుందరీకరణ

- హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్ గాంధీ
- మీడియాతో చిట్‌చాట్‌లో కెటీఆర్ విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై

వివరాలు 2లో



## సమంత విడాకులకు కెటిఆర్ కారణం

- సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని

వివరాలు 2లో

## 5న పిఎం కిసాన్ నిధులు విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** వ్యవసాయరంగంలో పెట్టుబడి భారాన్ని తగ్గింకే చర్యల్లో భాగంగా కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మా న్ నిధి యోజన పథకం కింద 5న నిధులు విడదల చేయనుంది. ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి కేంద్రం 18వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం ద్వారా దేశంలో మొత్తం 9 కోట్ల మంది పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రవేశపెట్టింది. 2019 ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రైతులకు పంట సాయంగా ఎకరానికి ఏడాదికి 6 వేల రూపాయలు అందిస్తోంది. ఈ 6 వేల రూపాయలను ఏటా మూడు దఫాలుగా నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్స్‌లో జమ చేస్తూ వస్తోంది. ఏప్రిల్ - జులై తొలి విడత గా, ఆగస్టు- నవంబర్ రెండో విడతగా, డిసెంబర్-మార్చి మూ డో విడతగా 2 వేల చొప్పున కేంద్రప్రభుత్వం ఈ ఆర్థిక సాయా న్ని అందిస్తోంది. ఇప్పటి వరకు పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర సర్కార్ 17 సార్లు రైతుల ఖాతాల్లో నిధులు విడుదల చేసిం ది. ఇప్పుడు 18వ విడత నిధులు విడుదల కోసం ఎదురు చూస్తున్న రైతులకు దసరా ముందు కేంద్రం శుభవార్త చెప్పింది . తాజాగా 18వ దఫా పీఎం కిసాన్ డబ్బులను 2024, అక్టోబర్ 5న ప్రధాని నరేంద్ర మోదీ రిలీజ్ చేస్తారని పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది. అదేవిధంగా పీఎం కిసాన్ స్కీమ్ కింద రైతులు రూ. 2 వేలు పొందాలంటే ఇ- కేవైసీ తప్పని సరిగా చేయించు కోవాలని అధికారిక వెబ్‌సైట్‌లో సూచించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా పలుమార్లు దీనిని స్పష్టం చేస్తూనే ఉంది. ఒకవేళ ఇంకా ఎవరైనా ఇ- కేవైసీ చేయించుకోకపోతే వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.



## తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు..

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.రాష్ట్రంలో మరో 3 రోజుల పాటు ఈదుడు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్రంలోకి కిందిస్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ, వాయువ్య దిశల నుంచి వీస్తున్నట్టు తెలిపింది. ఈ క్రమంలోనే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బుధవారం ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మంతో పాటు కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే గురువారం ఉమ్మడి మెదక్, మహబూబ్నగర్తో పాటు వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొన్నది.



## గాంధీ భవన్‌ను ముట్టడించిన జీఓ 317 బాధితులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** గాంధీ భవన్‌ను జీఓ 317 బాధితులు ముట్టడించారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి అడ్డుకున్నారు. దీంతో బాధితులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటలలో జీఓ 317 పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చారని.. ఇప్పుడు అధికార ంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. సూపర్ న్యూమరి పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులకు స్థానిక జిల్లాలకు పంపేల ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అవధూత దత్తపీఠం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించా. ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై ఫోర్జరీ కేసు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** బిఆర్ఎస్ నేత, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రియల్టర్ పురుషోత్తం నాయుడుపై ఫోర్జరీ కేసు నమోదైంది. విజన్ రిసార్ట్స్ భాగస్వామి గంటా రాజశేఖర్ రావు ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఇంట్లోకి చొరబడి సంతకాలు పెట్టమని ధర్మారెడ్డి బెదిరిస్తున్నారని గంట రాజశేఖర్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు తెలియకుండానే నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు.

## గాంధీ, శాస్త్రిలకు సిఎం రేవంత్ నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:**గాంధీ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

## యాదాద్రి గోపురం స్వర్ణ తాపడం

### - త్వరలోనే పనులకు శ్రీకారం

**తొలి అక్షరం/యాదగిరిగుట్ట,అక్టోబర్2:** యాదాద్రి ఆలయ విమాన గోపుర స్వర్ణమయ ఆకృతిని అధికారులు తాజాగా ఖరారు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. యాదాద్రి స్వర్ణతాపడం పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవలే మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. ఆకృతి ఖరారుతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. తొలుత స్వర్ణతాపడాన్ని 127 కిలోల బంగారంతో చేయాలని నిర్ణయించినా వివిధ కారణాలతో దాన్ని 65 కిలోలకు తగ్గించారు. విరాళాల ద్వారా ఇప్పటివరకు 11 కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరినట్లు సమాచారం. బంగారు తాపడంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్ణయం తీసుకున్నారు. పలువురు బంగారాన్ని విరాళంగా అందచేశారు. దీంతో ఆ మేరకు పనులు కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్ణయించింది. పూర్తి వివరాలు ఒకట్రెండు రోజుల్లో వెల్లడవుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.


## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

(మొదటి పేజీ తరువాయి)

కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:**పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి,ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను ప్రార్థిస్తూ బతుకమ్మ పండుగ ప్రారంభం (ఎంగిలిపూల బతుకమ్మ) సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మహా నగరంలో అధికారులతో మాట్లాడి నవరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశామని



పేర్కొన్నారు.రాత్రి పూట నిర్వహించే వేడుకలు కాబట్టి ఇప్పటికే ప్రధాన కూడలిలా ఆవరణలో పార్క్ లలో ప్రత్యేకంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పండుగలకు వార్డులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ప్రధాన కూడళ్లలో పూలకుండీలు, విద్యుత్ లైట్లు,డ్రెయినేజీలతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.రోడ్లు,బతుకమ్మ ఘాట్ల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.

## డబ్బుల కోసమే మూసీ సుందరీకరణ

(మొదటి పేజీ తరువాయి)

డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు.మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు.. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా.. అని కేటీఆర్ నిలదీశారు.

## 800 చెరువులను కబ్జా చేసిన భారాసా నేతలు

### - మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** భారాస అధినేత కేసీఆర్ ఎక్కడున్నారో కేటీఆర్ చెప్పాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారాస, ఆ పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారు. కబ్జా చేశారు కాబట్టే ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. రాహుల్ గాంధీకి.. హైడ్రాకు ఏంటి సంబంధం? ఇంకా డీపీఆర్ రూపొందించలేదు. అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుంది? మూసీ ప్రక్షాళన చేసి ఆదుకుంటామని గతంలో కేసీఆరే అన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చుతోంది. హైడ్రా, కూల్చివేతలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్‌లో చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తాం అని వెల్లడించారు.

## గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

### - కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్2:** కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.



# సమంత విడాకులకు కెటిఆర్ కారణం

(మొదటి పేజీ తరువాయి)

సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ.. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికారు.

## పోస్టులు పెట్టిన వారిని వదిలి పెట్టం

### మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం



**తొలి అక్షరం/సంగారెడ్డి,అక్టోబర్2:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఒక ఆడబిడ్డను అవమానించేలా పోస్టులు పెట్టడం తగదని హెచ్చరించారు. దుబ్బాక, సిద్దిపేట, సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సంగారెడ్డి గంజి మైదాన్‌లో గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్వచ్ఛభారత్‌లో బాగంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు.హైడ్రా గురించి ఎవరిష్టం వచ్చినట్టు వారు అవగాహన లేకుండా మాట్లాడాతున్నారని, దీనిపై సీఎం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రాపై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస చేసినవన్నీ మర్చిపోయి, మా మీద నుంచి బుల్డోజర్లు వెళ్లాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు ఎక్కడ జరిగినా.. బుల్డోజర్లు వస్తాయని, బుల్డోజరు తప్పు చేసిన వారి మీద నుంచి తప్పకుండా వెళ్తుందని వ్యాఖ్యానించారు.

## మంత్రి సురేఖ బేషరతు క్షమాపణలు చెప్పాలి

**● బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ ● సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ నటి హేమ**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 2:** మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు. బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా అని ప్రశ్నించారు.మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారని ఘాటుగా స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం కోసమే కొండా సురేఖ, సీతక్కతో మాట్లాడిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజాగా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు.






## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 2:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బ్రిటిష్ పాలన నుంచి భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి ప్రధాన కారణం మహాత్మాగాంధీ అని అన్నారు. ఓ సామాన్యుడిలా జీవితాన్ని ప్రారంభించిన గాంధీ మహాత్ముడిగా మారిన తీరు అమోఘం. అహింస అనే ఆయుధంతో బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టిన తీరు అద్భుతం అని అన్నారు.ఒక్క భారతావనిని మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తానికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన బాపూజీ అని ఎస్పీ అన్నారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన సాధించిన పది అద్భుత విజయాలను 1. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం 2.సత్యాగ్రహం3. చంపారన్ ఉద్యమం4. ఖేడా సత్యాగ్రహం:5. సహాయ నిరాకరణోద్యమం:6. దండి యాత్ర7. క్విట్ ఇండియా ఉద్యమం:8. స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి..9. అంటరానితనంపై పోరాటం10. ఖిలాఫత్ ఉద్యమం గురించి సిబ్బందికి అధికారులకు ఒకసారి గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్.ఐలు అనిల్, భాస్కర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 2:** మండల కేంద్రంలోలోని గాంధీ బజార్ నందు మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేసి జాతిపిత అయినటువంటి మహాత్మా గాంధీ నివాళులు అర్పించారు అదేవిధంగా నర్సింహులపేట గ్రామ స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు. అంగన్వాడి టీచర్లు శ్రావణి. సుహాసిని. సమ్మెటలలిత. ఆయాలు.యూత్ సభ్యులు మైపాషా, యాకన్న, రమేష్, యాకన్న, అశోక్, తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సహితం చూడకుండా ఊరు ఊరు నా బతుకమ్మ పండగ సంబరాలు



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 2:** మండలం లోని వడ్డెకొతపెల్లి పెద్దవంగర చిన్నవంగర బొమ్మకల్లు పోచంపెల్లి గంట్లకుంట్ల. అవుతాపురం పలు గ్రామాలలో ఊరు ఊరున బతుకమ్మ పండుగకు వర్షం అంతరాయం జరిగిన కూడా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఊరూరా అంగరంగ వైభవంగా జరిగే బతుకమ్మ పర్వదినాన్ని జరుపుకున్న మహిళలు గౌరీ దేవి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకుంటు అట పాటలతో సంబరాలు జరుపుకున్నారు.

## చెన్నారావుపేట ఎస్సైనీ కలిసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి

**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 2:** చెన్నారావుపేట మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, మండల నాయకులు సాదు నర్సింగం, నర్మెట సాంబయ్య, గూగులోత్ రాజేందర్, యూత్ నాయకులు ఉప్పునూతల రాజు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి సుమన్ రాథోడ్ , లక్ష్మణ్, రమేష్, రాజశేఖర్, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# జానం గంగిరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:** జానం గంగి రెడ్డి తన కెరీర్ మొత్తంలో సేవ అంకితభావానికి మూలస్తంభంగా నిలిచారు.తన నిస్వార్థ ప్రయత్నాల ద్వారా సమాజంలో చెరగని ముద్ర వేశారు.అతను విజయ డెయిరీ అనే ప్రభుత్వ సంస్థలో 18 సంవత్సరాలు పనిచేశాడు.అక్కడ అతని కృషి నిబద్ధత చాలా విలువైనది.అదనంగా అతను నాగార్జునసాగర్ లాంచ్ స్టేషన్‌లో పని చేస్తూ ఏపి టూరిజంతో స్వల్పకాలిక డిప్యుటేషన్‌ని తీసుకున్నారు.అక్కడ అతను తన నైపుణ్యం నాయకత్వాన్ని అందించాడు.సాంఘిక సంక్షేమం కోసం జానం గంగి రెడ్డి విద్యార్థి సంక్షేమ సమితి(విస్) అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు.ఈ సంస్థ ద్వారా అతను అణగారిన వర్గాల సాధికారత లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.డిఎస్సి అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించడం అతని అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి.దీని ఫలితంగా అనేక మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పదవులు పొందారు.లెక్కలేనన్ని జీవితాలను మార్చారు.విద్యకు అతీతంగా



జానం గంగి రెడ్డి పోలీసు మైత్రి యూత్ సభ్యుడుగా పోలీసు వారితో కలిసి సమాజ సేవలో కూడా చురుకుగా పాల్గొన్నారు.వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో అమలు చేయడంలో పోలీసులతో అతని సహకారం చట్టాన్ని అమలు చేసేవారికి మరియు సమాజానికి మధ్య బంధాన్ని బలోపేతం చేసింది.అతని వాదన అక్కడితో ఆగలేదు. బహుళ కార్మిక సంఘాల నాయకుడిగా,జానం గంగి రెడ్డి కార్మికుల హక్కుల కోసం తీవ్రంగా పోరాడారు.వారి గొంతులను వినిపించారు.వారి సమస్యలను పరిష్కరించారు.అతని నాయకత్వం ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటీ వర్గాల కోసం పోరాడటానికి విస్తరించింది. అక్కడ అతను ఈ అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అవిశ్రాంతంగా పనిచేశారు. ఎల్లప్పుడూ సమాజంలోని బలహీన వర్గాలకు తోడుగా నిలిచాడు.ప్రస్తుతం జానం గంగిరెడ్డి మీడియా రంగంలోకి ప్రవేశించి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తున్నారు.వివిధ రంగాలలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ జానం గంగిరెడ్డిని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం గర్వంగా ఉంది.సామాజిక సేవ,విద్య, కార్మిక హక్కులు సమాజ సంక్షేమం కోసం అతని జీవితకాల అంకితభావం అతని పాత్రకు నిదర్శనంగా నిలుస్తుంది.ఆయన అవిశ్రాంత కృషి అతనికి తెలిసిన వారందరికీ స్ఫూర్తినిస్తుంది.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),అక్టోబర్2:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి సోషల్ సర్వీస్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నర్కుటి సంతోష్ పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.అహింసా మార్గం లో లక్షలాది మంది ధేశ భక్తులను పోగుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించి అందరికీ ఆదర్శనీయుడయ్యాడని కొనియాడారు. సంఘం కార్యకర్తలు మహబూబాద్ జిల్లా నర్కుటి చలపతి రాజు,ప్రధాన కార్యదర్శి భూతం నరసింహ,డివిజన్ అధ్యక్షులు తూర్పటి సతీష్, మండల అధ్యక్షులు ఖండేరావు,ఉపాధ్యక్షులు చిత్తారి మదర్,తూర్పాటి సాయి,నర్కుటి గణేష్,నర్కుటి సాయి చరణ్,సంఘం మహిళా అధ్యక్షురాలు నర్కుటి పద్మ సంతోష్,మహిళలు రేబేల్లి నాగమ్మ,చార్ల ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.ఐ

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు...






**తొలి అక్షరం/కేసముద్రం,అక్టోబర్ 2:** కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నందు అలాగే వివిధ గ్రామాలలో జయంతి వేడుకలు జరిగాయి, గాంధీజీ అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మర్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వోలం రమేష్, సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్, యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజి ఎంపీటీసీ బలు,మల్సూర్,దామరకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,బలు,తరాల సుధాకర్, పూలపాక నాగరాజు,చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్, రషీద్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూల రాంబాబు,సరయ్య,సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండీ సమీర్, అరుణ్,బాధ్య,ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల,మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్,పిల్లి రమేష్,బానోత్ వెంకన్న,ఆగి చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్,బాల్మోహన్,నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు

### - జాతిపితగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నేత గాంధీజీ: బనిశెట్టి వెంకటేష్....




**తొలి అక్షరం/కేసముద్రం,అక్టోబర్ 2:** కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీజీ సెంటర్ లోనే గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి 155 వ జయంతి ఉత్సవాలను పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యదర్శి బనిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ భారత దేశంలో స్వతంత్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించిన నేతని ఉప్పు సత్యాగ్రహం అనే నినాదంతో భారతదేశంలో ని పౌరులందర్నీ ఒక తాటి మీదికి తీసుకొచ్చి ఒక చెంప కొడితే ఇంకో చెంప చూపిస్తూ, ప్రేమ దయ జాలి అనే నినాదంతో బ్రిటిష్ వారి కఠినమైన హృదయాల లో భారతదేశంలో స్వాతంత్ర్యం ఇచ్చే విధంగా రూపకల్పన చేసిన మహానేత, గాంధీజీ జాతిపితగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయు డు మన కరంచంద్ బాపూజీ గాంధీ జి గారిని ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రభాకర్ ఆగే చిన్న వెంకన్న లు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 2:** తొర్రూర్ పట్టణంలోని స్థానిక మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి బిజెపి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ... భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు అని తెలిపారు.అహింసా మార్గం లో లక్షలాది మంది ధేశ భక్తులను పోగుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించి అందరికీ ఆదర్శనీయుడయ్యాడని కొనియాడారు.మహాత్ముని స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ ను దేశ వ్యాప్తంగా నిర్వహించి ప్రజలకు పరిసరాలు, పరిశుభ్రత పాటించడం, బహిరంగ మలవిసర్జన నివారించేలా ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేసి అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విధంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెకంటి క్రిష్ణా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల రాజేష్,జలగం రవి, విష్ణు వర్ధన్ చారి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ ఉపాధ్యక్షులు నర్కుటి ఛలపతి రాజ్,గంధం రాజు, ఓబీసీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు చెన్నోజు విజయ్ కుమార్,బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 2:** మండలం కేంద్రంలో నీ ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయులు జాతిపిత మహాత్మ గాంధీ,మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమీయ,పరికి మధుకర్, మాట్లాడుతూ మన దేశానికి ఎంతో సేవ చేసినా మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారిని ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజలు,యువకులు వారి బాటలో నడవాలని మనిషి పుట్టుక చావు సహజమని బ్రతికున్నంత కాలం చేసే పనులే మనిషి మరణాంతరం గుర్తింపు తెస్తుందని అన్నారు, దేశం కోసం నిస్వార్ధంగాప్రజలకు సేవనందించి నటువంటిమహనీయులని వారుకొనియాడారు,అనంతరం వారి చిత్రపడాలకు పూలమాలవేసి, మిఠాయిలు పంచడం జరిగింది ఈకార్యక్రమం లో కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక, పప్పు శ్రీపాల్ రెడ్డి,గుల్లపెల్లి స్వామి,సమ్మెట బిక్షపతి,నగేష్, కృష్ణ,కుక్కల రాజు,గుల్లపెల్లి వెంకన్న,గుల్లపెల్లి అజయ్, పులి రాజ్ కుమార్, కోయడి ప్రకాష్,అందే యాకరాజు, బూమ్ బత్తుల రాజు, దొమ్మటి సురేష్,కాసానిరాజ్కుమార్,సమ్మెట శ్రీకాంత్,సమ్మెట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగానికి ఎంపికైన లక్ష్మీ భవాని అభినందించిన స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు గ్రామస్తులు.....

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 2:** ప్రస్తుత యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకై పోటీపడి సాధించుకోవాలని అమ్మపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. డీఎస్సీ ఫలితాలు ఎస్జీటీ విభాగంలో అమ్మాపురం ఆడబిడ్డ మాచర్ల రామ్మూర్తి,శోభా దంపతుల చిన్న కూతురు మాచర్ల లక్ష్మి భవానికి జిల్లా మొదటి ర్యాంక్ రావడం అభినందనీయమని ఆయన తెలిపారు. అమ్మపురం ఆడబిడ్డకు జిల్లా మొదట ర్యాంక్ వచ్చిన సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ స్పెషలాఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రస్తుత యువత దురలవాట్లకు పాల్పడకుండా తల్లిదండ్రుల యొక్క గౌరవ మర్యాదలను కాపాడే విధంగా ఉన్నత విద్యలను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరు సాధించుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి భవాని నీ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకుబ్ రెడ్డి,ఉపాధి హామీ ఎపిఓ మధు, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్,ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య మాజీ వార్డు సభ్యులు మాచర్ల అరవింద్,ముద్దం మహబూబ్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ విగ్రహానికి నివార్లు అర్పించిన ఆర్ఎంపి, పిఎంపి మండల అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 2:** మండలం లోని వద్దేకొతపెల్లి గ్రామం లొ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన పెద్దవంగర మండల ఆర్ ఎం పి. పి ఎం పి.మండల అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం వారు మాట్లాడుతూ శాంతి మార్గమే గాంధీ ఆశయాలు బ్రిటీష్ దొరలను గండగడల ఆడించి దేశ ప్రగతి కోసం ప్రాణాలు అర్పించిన మహా గొప్ప నాయకుడు గ్రామ స్వరాజ్యం నుతీసుకువచ్చాడు అన్నారు ఈ మండల.ఆర్య వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు. మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి.గ్రామం పెద్దలు మద్దెల గురువయ్య. యూత్ నాయకులు కిరణ్ చారి . కేశబోయిన యాకయ్య. దారావత్. రవి నాయక్. గ్రామ పంచాయతీ సిబ్బంది సుంచు వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ నూతన కమిటీ ఎన్నిక

**- మహబూబాబాద్ జిల్లా శాఖలో మరిపెడ ఉపాధ్యాయులు**



గుర్రం వెంకన్న
జిల్లా ఉపాధ్యక్షులు



పానుగోతు సరోజ
మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు



గండి కరుణాకర్
జిల్లా అసోసియేట్ అధ్యక్షులు

**తొలి అక్షరం/మరిపెడ,అక్టోబర్ 2:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో జరిగిన పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశంలో మహిళ అసోసియేట్ అధ్యక్షురాలిగా పానుగోతు సరోజ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా గండి కరుణాకర్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రం వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు జిల్లా శాఖలో మాకు అత్యున్నత గౌరవం లభించిందని దీనితో మాపై బాధ్యత మరింత పెరిగిందని విద్యార్థులకు పాఠ్యంశాల బోధనతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.సందర్భంగా వారిని అభినందించిన వారిలో పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి,మరిపెడ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,పిఆర్టీయూ బాధ్యులు లింగన్న రామ్మోహన్,వెంకన్న,వెంకన్న యాదగిరి, వెంకటయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.






## అర్పనపల్లి ప్రభుత్వ పాఠశాలలో టై, బెల్టు, ఐడికార్డుల అందజేత

**- విద్యార్థులకు అన్నివేళలా అండగా ఉంటానన్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధసిరి శ్రావణ్ గౌడ్**




**తొలి అక్షరం/కేసముద్రం,అక్టోబర్ 2:** బుధవారం కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా టై, బెల్టు, ఐడి కార్డులను యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధసిరి శ్రావణ్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం రానున్న రోజులలో తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకొవాలని, సామాజిక అంశాలను కూడా నేర్చుకోవాలని, సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క అంశంపై విద్యార్థులు పట్టు సాధించాలని, తల్లిదండ్రులకు గ్రామానికి దేశానికి మంచి పేరును తెచ్చి పెట్టేవారుగా క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రూ.100 కొట్టు..మేక పట్టు..!!




**తొలిఅక్షరం/మెల్లికుదురు,అక్టోబర్ 02:** దసరా,దీపావళి వచ్చిందంటే బట్టల షాప్ నుండి సెల్, ఎలక్ట్రానిక్స్ ,వస్తువులు,కార్లు ఆటో , ట్రాక్టర్స్ షోరూం వారు కస్టమర్లకు ఆకర్షించడానికి వివిధ రకాలైన డిస్కౌంట్లు, గిఫ్ట్ ఓచర్లు ,లక్కీ డ్రా పేర రకరకాల స్కింలను ప్రవేశపెడుతుంటారు. ఈ దసరా కు వినూత్నమైన లక్కిడ్రా పేర వంద కొట్టు మేకపోతు పట్టు అనే విధంగా పంప్లెట్స్ వాట్సాప్ గ్రూప్ లో చక్కర్లుకొడుతున్నాయి.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో దసరా పండుగ కు వినూత్న ఆఫర్ తో" లక్కి డ్రా" ప్రకటించారు. రూ 100 తో టికెట్ కొనుగోలు చేస్తే మొదటి బహుమతి కింద మేకపోతును అందజేస్తామనిప్రచారంచేస్తున్నారు.అదేవిధంగా రెండో బహుమతి రెండో బహుమతి టీచర్స్ ఫుల్ బాటిల్,మూడవ బహుమతి సిగ్నెచర్ ఫుల్ బాటిల్,నాల్గవ బహుమతి బ్లెండర్ ఫ్రైడ్ ఫుల్ బాటిల్,ఐదవ బహుమతి కోడిపుంజు,బహుమతులు ప్రకటించగా,అక్టోబర్ 11 న గ్రామంలో అందరి సమక్షంలో "డ్రా" తీయబడునని పంప్లేట్స్ , వాట్సాఫ్ గ్రూప్ ల ద్వారా ప్రచారం చకర్లు కొడుతున్నాయి. ఈ దసరా ధమాకా లో అదృష్టం ఎవరిని వరించనుందో వేచి చూడాల్సిందే.

## మరిపెడ అభివృద్ధికి సహకరిస్తం: విద్య హెర్బల్ ఫౌండర్ శ్యామ్ ప్రసాద్



**తోలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 2:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న విద్య హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం గాంధీ జయంతి సందర్భంగా బుధవారం సి ఎస్ ఆర్ ప్రోగ్రాం క్రింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్ యుగంధర్ రెడ్డి మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి మరిపెడ తాసిల్దార్ సైదులు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పిలుపుమేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన 450 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామని స్థానిక పాఠశాలలో పోడియం నిర్మించి ఇచ్చామని ఇప్పుడు 30 మంది మహిళలకు వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని అంతేకాకుండా భవిష్యత్తులో స్థానిక రైతులకు చేయూతను అందిస్తామని ఇంకా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మరిపెడ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ యుగేందర్ రెడ్డి మండల ప్రెసిడెంట్ రఘువీరారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్ నరసింహారెడ్డి తాసిల్దార్ సైదులు కంపెనీ మేనేజర్ రాజేష్ హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తున్న ఇనుగుర్తి బిఆర్ఎస్ గ్రామపటి అధ్యక్షులు బేత మల్ల చంద్రయ్య

**- రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు తావులేదు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 2:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన ఆరోపణలు ఆక్షేపణీయమని ఇనుగుర్తి బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేత మల్ల చంద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రి హొదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కొండా సురేఖకు కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై న్యాయ పరంగా ముందుకు వెళ్తామని, కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని చంద్రయ్య డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థుల మీద దాడికి వాడుకోవడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని అభివర్ణించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, రాజకీయ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోవద్దనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించాలని, బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా ఇతర మహిళలపై ఇలా అసంబద్ధ వ్యాఖ్యలు చేయవద్దని హితువు పలికారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదని, తిరిగి భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలకు ఆస్కారం ఇవ్వకూడదని, వ్యవస్థలో ఉన్న లోటు పాట్ల గురించి మాట్లాడాలి తప్ప, సమాజానికి ఆదర్శంగా ఉండాలే తప్ప ఇలా మంత్రి చేసిన ఆరోపణల వల్ల కేటీఆర్ కుటుంబ సభ్యులు బాధపడతారని అర్థం కాలేదా అని, తోటి మహిళగా మీరు ఆలోచించారా అని ప్రశ్నించారు. బాధ్యత గల పదవిలో ఉండి..మంత్రి సురేఖ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.

## కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆదేశ అనుసారం కార్యక్రమం**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 2:** నర్సంపేటనియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది.ఈ కార్య క్రమం లో మాజీ జడ్పీకో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ,మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమనరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య,మండల యూత్ అధ్యక్షుడు మూడు రమేష్,మాజీ కోఆప్షన్ సభ్యులు గఫర్,మండల నాయకులు ఎడ్ల మల్లయ్య,నర్మేట సాంబయ్య,సాధు నర్సింగం గుగులోత్ రాజేందర్,ముత్యం సాంబయ్య,ఉప్పునూతల రాజు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి సుమన్ రాథోడ్,రాజశేఖర్,లక్ష్మణ్,రమేష్,సాయి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని సత్కరించిన ఎంపీడీవో శివాని



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 2:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామగ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత ఈ సేవ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక 2025-26 సంవత్సరం గాను పనులు గుర్తింపును కార్యక్రమాన్ని ఎంపీడీవో శివాని ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగినది అయితే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు శానిటేషన్ సిబ్బందికి ఎంపీడీవో శివాని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ శానిటేషన్ మరియు ఇతర సిబ్బంది దాసరి రమేష్, మాదారపు స్వామి,పసునూరి సదయ్య, పసునూరి చిరంజీవి లను శివాని శాలువాలతో సన్మానించి సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగగిరి స్పెషల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్, పర్కాల రాజన్న ,రాకం కరుణాకర్, చీకటి చిన్న రాజు,దాసరి అశోక్,కుక్కల అశోక్.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి..

**- శాంతి మార్గమే.బాపు ఆయుధం: మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 02:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహాత్మాగాంధీ,ఆయుధం పట్టలే,యుద్ధం చేయాలి,ఇదే ఆయన ఆయుధం శాంతి మార్గం తోనే స్వరాజ్యం ను తీసుకొచ్చాడు అని మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రం లో బుధవారం గాంధీ జయంతి ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ,అహింస సత్యం,శాంతి అనే ఆయుధలతో ఆంగ్లేయులను తరిమి కొట్టిన స్వాతంత్ర సమరయోధుడు భారత దేశాన్ని ఒకే తాటికి తెచ్చిన పూర్తి ప్రదాత బాపూజీ జాతిపిత మొహన్ దాస్ కరంచంద్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూళ్ల ప్రణయ్, మహ్మద్ మౌలాన, విస్సంపెల్లి వెంకటేష్,బండారు మల్లయ్య రట్నపురపు యాకయ్య,పొనుగోటి కిషన్ రావు, వరిపల్లిఉప్పలయ్య ,బెల్లి నర్సయ్య, పిట్టలమురళి, వెంకటేశ్వర్లు యాఖూబ్ ఫాష, జెల్ల విరేంకులు,ఆకుల నాగయ్య ఓబీసీ మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య, సట్ల యాకయ్య, అబ్బర్ అలి లోకేష్ బక్కిరెడ్డి, యాసం యాకయ్య వంశీధర్,సిద్దంకి సోమయ్య హెచ్ రవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**- గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాలీ**

**- కిసాన్ పరివార్ అధినేత నానావత్ భూపాల్ నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 2:** మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్ నియోజకవర్గ, మరిపెడ మండలం కేంద్రంలో మాత్మ గాంధీ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళు లర్పించి వారు మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయం. ఆత్మాభిమానం,ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు.మనకు మనమే వాటిని కాపాడుకోవాలని ఆయన చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకం.జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో LHPS రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,కాంగ్రెస్ పార్టీ ST సెల్ రాష్ట్ర నాయకులు గాంధీ నాయక్,సీనియర్ జర్నలిస్ట్ గిరి భూపాల్ నాయక్ టీం మండల అధ్యక్షులు, మరిపెడ వెంకన్న, సీరోల్ మండల అధ్యక్షులు విష్ణు నాయక్,డోర్నకల్ మండల అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, చిన్నగూడూరు మండల అధ్యక్షులు శంకర్ నాయక్,కురవి మండల అధ్యక్షులు శివవర్మ నాయక్,మంగిలాల్ నాయక్,రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 2:** ఇనుగుర్తి మండలం కేంద్రంలో బుధవారం బతుకమ్మ పండగ సంబరాలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. బొడ్డెమ్మ తర్వాత చిన్న బతుకమ్మను మొదటిరోజుగా పరిగణిస్తారు. ఈ పండగను తొమ్మిది రోజులు మహిళలు బతకమ్మను పేర్చి కోలాటం తో మహిళలు బతుకమ్మ ఆడారు.

# బతుకమ్మ పూలలో ఔషధ గుణాలెన్నో...

**- ఒక్కో పువ్వుకు ఒక్కో గొప్పతనం - వర్షంలో లెక్క చేయకుండా మహిళలు బతుకమ్మ ఆటలు**





**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 02:** మండల కేంద్రంలోని గంగయ్య కుంట ఆవరణములో ఘనంగా మహిళలు వర్షంలో లెక్క చేయకుండా ఆటపాటలతో బతుకమ్మ ఘనంగా నిర్వహించారుప్రపంచమంతా పూలతో దేవుణ్ని పూజిస్తే, పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ.. బతుకమ్మ! తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక! ఆడబిడ్డలంతా సంబురంగా జరుపుకొనే ఘనమైన వేడుక.ప్రపంచమంతా పూలతో దేవుణ్ని పూజిస్తే, పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ.. బతుకమ్మ! తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక! ఆడబిడ్డలంతా సంబురంగా జరుపుకొనే ఘనమైన వేడుక. ప్రకృతినిఆరాధిస్తూ సాగే పూల పండుగ. బతుకమ్మలోని ఒక్కో పువ్వూ.. ఒక్కో ఔషధ గని. ఆరోగ్య ప్రదాయిని. క్రిమిసంహారిణి!చేను చెలకల్లో, పొలం గట్లపై విరబూసే తీరొక్క పూలే.. బతుకమ్మలో అందంగా ఒదిగిపోతాయి. ఇలపైన రంగుల హరివిల్లును తలపిస్తాయి. తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతులు, కట్లపూలు, గుమ్మడి పూలు.. ఒక్కటేమిటి తీరొక్క పూలు, బతుకమ్మకు నిండుతనాన్ని ఇస్తాయి. వీటిలో ఉండే ఔషధాల గుణాలు..ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.ఆరోగ్యమస్తు..ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే సంబురాలు సద్దుల బతుకమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులూ ప్రకృతిలో లభించే ప్రతి పువ్వునూ ఏరికోరి తెచ్చి, బతుకమ్మలను పేరుస్తారు మహిళలు. ఇలా బతుకమ్మకు ఉపయోగించే పూవుల్లో అనేక ఆరోగ్య అంశాలు ఇమిడి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి, తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, రుద్రాక్షతోపాటు వివిధ రకాల పువ్వుల్లో ఆరోగ్యానికి మేలుచేసే ఔషధ గుణాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. పూల నుంచి వచ్చే సువాసనలు, వాటి స్పర్శ ఆరోగ్యాన్ని పెంచుతాయని అంటున్నారు.క్రిమిసంహారిణి వర్షాకాలంలో చెరువులు, కుంటల్లోకి కొత్త నీరు చేరుతుంది. ఈ నీటిలో అనేక రకాల సూక్ష్మక్రిములు వృద్ధి చెంది, వ్యాధులను వ్యాపింపజేస్తాయి. ప్రస్తుతం నీటిని వడబోసే అనేక అధునాతన యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. కానీ, పూర్వకాలంలో ఇవేవి అందుబాటులో ఉండేవి కాదు. అయితే, బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం ద్వారా.. ఆయా పువ్వుల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు సహజసిద్ధ క్రిమిసంహారకాలుగా పనిచేస్తాయి. నీటిలోని విష క్రిములను నిర్మూలిస్తాయి. అలా కొత్తనీటితోపాటు వచ్చే కొత్త రోగాల నుంచి కాపాడుకునే పండుగే.. బతుకమ్మ.బతుకమ్మ పూలల్లో ఉన్న ఔషధ గుణాల గురించి తెలుసుకుందాం,గుమ్మడి పువ్వు,బతుకమ్మను పేర్చడం గుమ్మడి ఆకులతో మొదలై.. గుమ్మడి పువ్వులోని గౌరమ్మను ప్రతిష్ఠించడంతో పూర్తవుతుంది. పండుగతోపాటే గుమ్మడి తీగ కూడా మొగ్గలు తొడుగుతుంది. ఈ పూలల్లో సహజసిద్ధ 'పసుపు గౌరమ్మ' కొలువై ఉంటుంది. గుమ్మడి పువ్వు శాస్త్రీయనామం కుకుంబిటాపిపో'దీనిలో విటమిన్–ఎ, సి పుష్కలం. వయసు మీద పడ్డాక వచ్చే కాళ్ల నొప్పుల్ని తగ్గిస్తుంది. ప్రొస్టేట్ గ్రంథికి ఎలాంటి హాని కలగకుండా కాపాడుతుంది కూడా.తంగేడు పువ్వు,బతుకమ్మలో గుమ్మడి తర్వాత ఎక్కువ ప్రాధాన్యం కలిగిన పువ్వు.. తంగేడు. ఇది మన రాష్ట్ర పుష్పం. శాస్త్రీయనామం'కేసియా అరికులేటా'. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతారు. ఈ పూల కషాయం తాగితే మధుమేహం అదుపులో ఉంటుంది. తంగేడు పూల పొడిని బెల్లంతో కలిపి తీసుకుంటే.. అతిమూత్ర వ్యాధి, నరాల బలహీనత దూరం అవుతాయి. తంగేడుపూల టీ తాగితే.. నెలసరి సమస్యలు తగ్గుముఖం పడుతాయి. కీళ్ల నొప్పులు తగ్గించడంలో, శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంలో తంగేడు సాయపడుతుంది. తంగేడు ఆకులు, పూలను చెరువులు, కుంటల్లో వేయడం వల్ల.. కొత్త నీటిలోని బ్యాక్టీరియా చనిపోతుంది.గునుగు పువ్వు,బతుకమ్మను పేర్చడంలో ఎక్కువగా వాడేవి గునుగు పూలు. ఇవి గడ్డిజాతికి చెందినవి. 'సెలోషియా' దీని శాస్త్రీయనామం. ఈ మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. రక్తపోటును తగ్గించడంలో గునుగు పువ్వు ముందుంటుంది. నోటిలో పుండ్లు,ముక్కులో రక్త స్రావాన్ని తగ్గించడానికి దీనిని వాడుతారు. గునుగు పూలు చర్మంపై గాయాలు, పొక్కులను తగ్గిస్తాయి. దగ్గు, టీబీ,డయేరియాలకు చక్కని ఔషధం.గునుగు గింజలు సహజసిద్ధ రక్తస్రావ నివారిణిగా పనిచేస్తాయి. నేత్ర సంబంధ మందుల తయారీలో వాడుతారు. వీటిని తింటే.. మూత్ర సంబంధ సమస్యలూ తగ్గుతాయి.బంతి పువ్వు బంతి పువ్వు 'ఆస్టరేసి' కుటుంబానికి చెందింది. టాజిటస్ ఇరక్ట దీని శాస్త్రీయ నామం. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కిడ్నీలో రాళ్లను కరిగించడంలో, చర్మంపై దద్దుర్లను తగ్గించడంలో సాయపడుతుంది. బంతి ఆకులను మెత్తగా చేసి, గాయాలు, పుండ్లపై రాస్తే.. త్వరగా మానిపోతాయి. పంటి నొప్పి, చిగుళ్ల వాపు, చిగుళ్ల నుంచి రక్తం కారడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. బంతిపూల రెక్కలను మిరియాలతో కలిపి తీసుకుంటే.. మూత్రంలో రక్తం, చీము వంటిసమస్యలను నివారిస్తుంది.తామర పువ్వు,ఆయుర్వేద మందులు, సుగంధ ద్రవ్యాల తయారీలో తామర పువ్వులు, నూనెను వాడుతారు. తామర తొడిమల నుంచి స్రవించే జిగురును డయేరియా నివారణలో, కొమ్మను అజీర్తి నివారణలో వినియోగిస్తారు. మలబద్ధకాన్ని తగ్గించడంలో తామర తైలం దివ్య ఔషధం. చర్మ సంబంధ వ్యాధులనూ నివారిస్తుంది. మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు కుంటలు చెరువులలో బతుకమ్మ నిమజ్జనం చేశారు ఒకరికి ఒకరు వాయినం ఇచ్చుకొని అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు.

## వివాహిత ఆత్మహత్య..




**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 02:** కుటుంబ కలహాలు వెరసి అర్ధిక ఇబ్బందులతో పురుగు మందు తాగి వివాహిత ఆత్మ హత్య చేసుకున సంఘటన జరిగింది.స్థానిక ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం మండలంలోని రామరామన్నగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ కవిత,(40) కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో నిన్నమంగళ వారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు త్రాగగా ఇవిషయం కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం ఎంజిఎం ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ బుదవారం మృతి చెందినట్లు వెల్లడించారు. మృతురాలి తండ్రి బానోత్ బాలు సోమరాంకుంట తండా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని వివరించారు.

## రమేష్ బాబు సేవలు భేష్...

**- వర్షాన్ని సైతం లేక్కచేయక..!!**

**- నేలకొరిగిన చెట్లను తొలగించిన పోలీసులు..**

**- పోలీసుల పనితిరుపై ప్రశంసించిన ప్రజలు..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 2:** ప్రొద్దున ఎండ తీవ్రత సాయంత్రం ఒకేసారి ఇదురు గాలులతో కూడిన వర్ష భీభత్సం తో మండలంలో చెట్లు నేలకొరిగాయి.మహబూబాబాద్ నుండి నెల్లికుదురు వెళ్ళే ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు నేలకొరి గాయి. వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు వెంటనే స్పందించి తన పోలీసు సిబ్బంది తో రోడ్డు పై నేలకొరిగిన చెట్లను వర్షం ను సైతం లేక చేయక ముందు తొలగి ంచి,వాహనాల రాక పోకలకు అంతరాయంను ఇబ్బందిని, తొల గించారు.ఎస్సై రమేష్ బాబు,పోలీసు సిబ్బంది పని తిరు సేవల పట్ల మండల ప్రజలు ప్రశంసిస్తూ , ఆనందం వ్యక్తం చేశారు.



# చెలరేగిపోతున్న రేషన్ బియ్యం దందా

**- పోలీసుల అదుపులో బియ్యం లారీ**

**- సిండికేట్ గా మారిన డీలర్లు, అక్రమ వ్యాపారులు**

**- నర్సింహులపేట టు సూర్యాపేటకు తరలింపు.. అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు..**

**- రేషన్ దుకాణాల డీలర్లే సూత్రధారులు..!**



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 2:** ఓ వైపు రేషన్ డీలర్లు, మరో వైపు అక్రమ వ్యాపారులు సిండికేట్ గా మారడంతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండల కేంద్రంలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. అయితే బియ్యం సరఫరా అడ్డుకునేందుకు అన్ని వైపులా నుంచి కట్టడి చేయడంతో కొంతకాలంగా సద్దుమణిగింది. కాసుల వర్షం కురిపించే బియ్యం దందా చేస్తే రూ. లక్షల్లో సంపాదించవచ్చునే ఆలోచనతో కొత్త వ్యాపారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఇలా నెలకు వందలాది క్వింటాళ్ల బియ్యం అక్రమంగా తరలిపోతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలి వెళ్తున్న బియ్యం బస్తాలతో నిండిన లారీని అధికారులు పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారి నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల సరిహద్దు ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేస్తుండగా లారీని పట్టుకోనిస్థానిక పీఎస్ కు తరలించినట్లు తెలుస్తోంది. మండల కేంద్రం నుండి బియ్యం లారీ తరలి వెళుతుండగా అనుమానం వచ్చి లారీ డ్రైవర్ ను ప్రశ్నించగా అనుమానం వచ్చి టాస్క్ ఫోర్స్ పోలీసులు లారీని పట్టుకొని పీఎస్ కు తరలించినట్లు తెలిసింది. లబ్దిదారులకు ఇవ్వకుండా...డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో కొందరు రేషన్ డీలర్లు బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీచేయకుండా వాటిని వ్యాపారులకుఅమ్మేస్తున్నారు. అలాగే మరికొందరువ్యాపారులు గ్రామాలు, పట్టణాల్లో తక్కువధరకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు.ఇలా వివిధ గ్రామాల నుంచి సేకరించినరేషన్ బియ్యాన్ని ఓ చోట డంప్ చేసి అక్కడినుంచి వివిధ వాహనాల్లో తీసుకెళ్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందాకు మండలంలోని పలువురు డీలర్లే సూత్రధారులుగా వ్యవహరించి సెటిల్ మెంట్లు చేస్తున్నట్లు ప్రచారం. పక్క జిల్లాకు అనగా నర్సింహులపేట టు సూర్యాపేటకు చెందిన ఓ వ్యాపారికి బియ్యం సరఫరా చేసేందుకుఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఓ సీనియర్ డీలర్ తన అనుచరులతో సప్రదింపులు చేశారని మండలంలో చర్చ.. తమ వ్యాపారానికి అడ్డు రాకుండా ఉండాలని కోరినట్లు సమాచారం. మండలంలోనిఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపైటాస్క్ ఫోర్స్, సివిల్ పోలీసులు సమాచారం మేరకు లారీని పట్టుకొని పీఎస్ కు తరలించినట్లు తెలిసింది.

# ఘనంగా మిర్యాలగూడలో గాంధీ జయంతి





**తొలి అక్షరం/మిర్యాలగూడ, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లి.. కాంగ్రెస్ నాయకులతో కలసి గాంధీ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కాలినడకన వెళ్లి పట్టణంలోని లిగాంధీ విగ్రానికి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ చైర్మన్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, పలు స్వచ్ఛంధ సంస్థలు, కాంగ్రెస్ నాయకులుతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నేను నా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు.అనంతరం నాయకులు అందరితో మిర్యాలగూడ నియోజక వర్గంలో ఈరోజు నుంచి ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కి కృషి చేస్తామని, కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే వాడుతామని ప్రమాణం చేయించడం జరిగింది.అనంతరం స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమాన్ని ప్రారంభించి పట్టణంలోని రోడ్లను శు భ్రం చేసారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స్ తో కలసి గాంధీ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు. అనంతరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దాతలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యా గ్రహమే ఆయుధంగా , అహింసా మార్గంలో పోరాడి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మన జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా వారి ఆశీర్వాదాలతో , వారి ఆదర్శంగా ఈరోజు మన మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ ప్రారంభించడం ,స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా, చాలా సంతోషంగా ఉందన్నారు.నా లక్ష్యం ఒక్కటే మీరు అందరూ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని , నా ఈ పదవీకాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడ నియోజకవర్గం పారిశుద్ధ్యంలో గానీ, పర్యావరణ పరిరక్షణలో గానీ, ప్రభుత్వ విద్యా, వైద్యంలో గానీ సంవృద్ధి చెందాలి, మార్పు తీసుకొని రావాలి అని నేను బలంగా సంకల్పించాను అదే ఉద్దేశంతో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా గత కొంత కాలంగా మొక్కలు నాటడం గానీ, స్వచ్ఛ ధనం – పచ్చదనం కార్యక్రమం గానీ, ప్రభుత్వ విద్యా సంస్థలు, వైద్య శాలలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం గానీ, ఈరోజు ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ గానీ ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంధని అన్నారు.అలాగే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ పూర్తిగా విజయవంతం కావాలి అంటే ప్లాస్టిక్ కవర్స్ స్థానంలో భూమిలో సులువుగా కరిగిపోయే ఎటువంటి హానీ కలిగించని కంపోస్టబుల్ కవర్స్ వాడకాన్ని పెంచాలి. అందుకుగాను మన మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న స్వచ్ఛంధ సంస్థల వారు ముందుకు వచ్చి కంపోస్టబుల్ కవర్స్ ఉచితంగా ప్రజలకు అందించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. మిర్యాలగూడ నియో జకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో అక్కడి నాయకులు స్వచ్ఛంధ సంస్థల ద్వారా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంధని అన్నారు.నా లక్ష్యం నెరవేరాలని అంటే కేవలం నేను ఒక్కడిని మాత్రమే సంకల్పిస్తే సరిపోదు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు భాగస్వామ్యులు కావాలి.. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలి అన్నారు. మిర్యాలగూడ ప్రజల్లో ఐకమత్యం పెంపొందించాలి , కుల, మత, ప్రాంతీయ విబేధాలు లేకుండా మేము అంతా ఒక్కటే అనే ఉద్దేశంతో ప్రతిఒక్కరూ కలసి మెలసి నడవాలి అలాంటి వాతావరణాన్ని మిర్యాలగూడలో పెంపొందించాలి అనే లక్ష్యంతో నేను నా మిర్యాలగూడ అనే పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. స్వచ్ఛంధ సంస్థలను, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వారిని, ఒక్కటి చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఐకమత్యంతో కూడిన మంచి సమాజాన్ని నిర్మించేందుకు నాతో ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ..

# ఆడపడుచులకి ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటా...

- బతుకమ్మ విగ్రహం ఆవిష్కరించిన భూపాల్ నాయక్
- మండల కేంద్రంలో విద్యుత్ క్రాంతులతో మహిళలు ఆటపాటలు







**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 2:** మండల కేంద్రంలోని గంగాయకుంట వద్ద బతుకమ్మ ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ పరివార్ అధినేత నానావత్ భూపాల్ నాయక్ విగ్ర ఆవిష్కరణ నిర్వహించి అనంతరం బుధవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ .నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులందరూ ఎంతో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ.. తీరొక్క పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నం, అస్తిత్వానికి ప్రతిరూపం మన బతుకమ్మ అని పేర్కొన్నారు. మహిళలతో ఆటపాటలతో మధ్యఆనందోత్సాహాల తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకుశుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకుప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోపోరాట సమితి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడుగాంధీ నాయక్. సీనియర్ జర్నలిస్ట్ గిరి భూపాల్ నాయక్. టీం మండల అధ్యక్షుడు మండల ఇన్చార్జులు వెంకన్న. కారంపురి వెంకటేశ్వర్లు. చెలిమల్ల గణేష్. మంగీలాల్ నాయక్. రాందాస్ నాయక్ ఉత్సవ కమిటీ సభ్యులు. కల్లెడ అభినయ్. సుంకరి చంద్రం. కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి. ముత్తయ్య. వేముల రంగన్న. వీరనాగి భిక్షం. కొండ బత్తిని రవికుమార్. తోపాటు గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు అనంతరం బతుకమ్మ వేడుకల సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:** చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్లోని మహాత్మునికి పూలమాల సమర్పణ కార్యక్రమాన్ని అధ్యక్షులు మచ్చ సురేష్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బోనగిరి సెంటర్ కోశాధికారి చీరాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బిజ్జాల అశోక్,కూరపాటి సోమయ్య సహాయ కార్యదర్శి చిదురాల రవి మాజీ, ఇమ్మడి రాంబాబు వనమాల ప్రకాష్ అధ్యక్షులు రేవూరి నర్సయ్య దారం ప్రసాద్,సలహా కమిటీ సభ్యులు పెరుమాల చక్రపాణి వదిన పల్లి అనిల్ కుమార్ గుండాల నరసయ్య,రేవూరి వెంకన్న చలువాది సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు రేవూరి శ్రీనివాస్ మిన్న కంటి శ్రీనివాస్,దీకొండ శ్రీనివాస్,చిదురాల నవీన్, బోనగిరి వెంకన్న బిజ్జాల ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహబూబాబాద్ జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:**

| | | |
|---|---|---|
| 1.కొత్తగుడ | : | 0.0 |
| 2.గంగారాం | : | 8.2 |
| 3.బయ్యారం | : | 0.0 |
| 4.గార్ల | : | 0.0 |
| 5.డోర్నకల్ | : | 0.0 |
| 6.కురవి | : | 0.0 |
| 7.మహబూబాబాద్ | : | 0.0 |
| 8.గూడూరు | : | 0.0 |
| 9.కేసముద్రం | : | 0.0 |
| 10.నెల్లికుదుర్ | : | 0.0 |
| 11.నరసింహులపేట్ | : | 0.0 |
| 12.చిన్నగూడూర్ | : | 0.0 |
| 13.మరిపెడ | : | 0.0 |
| 14.దాంతలపల్లి | : | 0.0 |
| 15.తొర్రూర్ | : | 0.0 |
| 16.పెద్దవంగర | : | 0.0 |

మొత్తం 8.2 ఎంఎంఎస్

జిల్లా అవెరేజ్: 0.5 ఎంఎంఎస్



# తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేక బతుకమ్మ

- కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఆడబిడ్డలకు న్యాయం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), అక్టోబర్2:** తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని మాటేడు గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని మరియు బతుకమ్మ ఘాట్ ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యేమాట్లాడుతూ....బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.ప్రజల జీవనంలో భాగమైన బతుకమ్మ పండుగ ఖండాంతరాలకు విస్తరించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు మహిళలు ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకోవాలని కోరారు.మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్కుటి గజానంద్,భూసాని రాము, శ్రీనివాసరావు,కొలుపుల శంకర్,దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కర్నె నాగజ్యోతి నాగరాజు,కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,అచ్చిరెడ్డి,వరప్రసాద్,వెంకటాచారి, మనోహర్, ముద్దసాని సురేష్, వల్లపు శోభ యాక య్య, చిదిరాల రవి,వెలుగు మహేశ్వరి, అనిత, నల్లమాస మహేష్,సురేందర్ రాజులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),అక్టోబర్2:** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలోకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ...అతి సామాన్య కుటుంబంలో జన్మించి ప్రపంచంలో అత్యున్నతమైన యూనివర్సిటీ నుండి లా డిగ్రీ పూర్తి చేశారని, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో తెల్లవారి పై శాంతి, అహింస మార్గాల ద్వారా దేశ ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో గాంధీజీ గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందని, స్వతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన ఉద్యమాలు వెలకట్టలేనివాన్నారు.మహాత్ముల జయంతి,వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా వారు చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవచ్చున్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ...ప్రపంచ దేశాలలో భారతదేశానికి అత్యున్నతమైన పేరు ఉందని అందులో గాంధీజీ చూపిన మార్గాలు ఎందరికో ఆదర్శప్రాయం అని ఆయన జీవన ప్రమాణాలు, మార్పు, నీతి,నిజాయితీ,శాంతి,అహింస ఆయన జీవితమే ఒక మెసేజ్ గా సిద్ధాంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు.అంతకు ముందు మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు,రెవెన్యూ,లెనిన్ వత్సల్ టోప్పో,డేవిడ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:** కొత్తగూడ మండలం పోగుల్లపల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను జార?ండ్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఏటూరునాగారం ప్రాజెక్టు డైరెక్టర్ చిత్రా మిశ్రా,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అత్యున్నత ప్రమాణాలతో సుమారు 40 కోట్ల వ్యయంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో-ఎడ్యుకేషన్ స్కూల్నిర్మాణం జరిగిందని, (23 )మంది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రస్తుతం 500 మంది విద్యార్థులకు విద్యతోపాటు,క్రీడలు,సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యతలను వెలికి తీయడానికి అత్యుత్తమమైన విద్యా బోధనలు అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, మండల ప్రత్యేక అధికారి సురేష్,జిల్లా పరిషత్ సీఈవో నర్మద,ఆర్సిఓ హరి సింగ్,ప్రిన్సిపాల్ అజిత్ కుమార్ సింగ్,తాసిల్దార్ రమాదేవి,ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ పేర్చిన ఎమ్మెల్యే సతీమణి నీలిమ రెడ్డి
- బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కుమార్తె గోదా రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:** తెలంగాణ లో అతిపెద్ద పండుగ, పూలనే పూజించే సాంస్కృతిక పండగ బతుకమ్మ పండుగ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని సతీమణి నీలిమ రెడ్డి,కుమార్తె గోదా రెడ్డి అన్నారు.ఎంగిలి పూల బతుకమ్మ పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 9రోజులు తీరొక్క పూలతో తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ప్రతిభింభించేలా ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ పండుగ అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని కోరుకున్నారు.సనాతన ధర్మాన్ని పాటిస్తూ ఎన్నో వందల ఏళ్లుగా వస్తున్న సద్దుల బతుకమ్మ, దసరా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీ ఆకాంక్ష అన్న దానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి, (పి.సైదులు),అక్టోబర్2:** మహాలయ పక్షాలను పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పేదలకు అన్న దానం చేయడం జరిగింది.ప్రతి సంవత్సరం మహాలయ పక్షాల్లో అన్న దానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నట్లు ఈ సారి కనీసం 150 మందికి అన్న దానం చేసినట్లు చెప్పారు. పితృదేవతలను తలచుకుని వారి ఆశీస్సులు పొందడం అదృష్టమని అన్నారు.ప్రసూన,ఉమ,గాయత్రి, సహకారం అందిం చారని, రమణ,మనోజ్ పాల్గొన్నారని సంస్థ అధ్యక్షురాలు తెలియచేశారు.

## బలమైన కార్మిక వర్గ పోరాటాల కోసమే ఐఎఫ్టియు విలీనం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్2:** భారతదేశంలో రోజురోజుకి దిగజారుతున్న రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులను మార్చటానికి బలమైన కార్మిక వర్గ పోరాటాల కోసం ఐఎఫ్టియు ను టియుసి ఐ లో విలీనం చేస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.బుధవారంతొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్టోబర్ 20న హైదరాబాదులో జరుగు విలీన సభ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ..గత 40 సంవత్సరాలుగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై నిరంతరం ఐఎఫ్టియు పోరాడిందని గుర్తు చేశారు.సుమారు లక్ష వరకు వివిధ రంగాల కార్మికుల సభ్యత్వం కలిగిన ఐఎఫ్టియు దేశవ్యాప్తంగా బలమైన కార్మికుల ఉద్యమ పోరాటాలను ఉధృతం చేయడానికి బావ సారుప్యత కలిగిన టియుసిఐ లో విలీనం అవుతుందని అన్నారు.దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల హక్కులపై కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ సంఘంలో ఐఎఫ్టియును విలీనం చేయాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన సంయుక్త సమావేశంలో నిర్ణయించారని రవి తెలిపారు భారతదేశవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని నేడు 12 గంటలకు మార్చబడుతుందని, సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలను పెంచుకునే హక్కు, సమ్మె చేసే హక్కు నూతన లేబర్ కోడ్ల వల్ల రద్దుకాలు ఉన్నాయని అన్నారు. భారత రాజ్యాంగం కార్మిక వర్గానికి దేశ ప్రజలకు ఇచ్చిన అనేక హక్కులను మోడీ సర్కార్ ఒక్క కలం పోటుతో రద్దుకుపోనుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు.అక్టోబర్ 20 విలీన సభకు టి యు సి ఐ ఆల్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు అమ్రేష్ పటేల్, సింగ్ వి తోపాటు సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తదితరులు హాజరై ప్రసంగించనున్నారని రవి తెలిపారు. వివిధ అనుబంధ సంఘాల కార్మిక నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య,జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్,వడ్లకొండ లక్ష్మయ్య తో పాటు మున్సిపల్ ఏగుమతి హమాలి, ఆటో డ్రైవర్స్, రైస్ మిల్ ఆపరేటర్స్,హెయిర్ బస్ డ్రైవర్స్ తదితర అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

